www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 16 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు
సంసిద్ధం చేయాలి
వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయాలని వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అన్ని విభాగాల నోడల్ అధికారులతో కలిసి సాధారణ ఎన్నికల సన్నద్ధతపై అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఇఆర్ఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో అదే రోజు నుండి అభ్యర్థుల నామినేషన్ దాఖల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అన్ని నియోజకవర్గాల ఆర్ఒలు అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ ఉల్లంఘన జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియకు సంబందించిన కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం నమోదు చేసుకున్న వారందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నిరకాల ఏర్పాట్లను సంబంధిత 2లో

ఒంటిమిట్టకు బ్రహ్మోత్సవ శోభ

- నేడు అంకురార్పణ, రేపు ధ్వజారోహణం
- 22న సీతారాముల కల్యాణం



విద్యుత్ కాంతుల వెలుగులో కోదండరామాలయం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఒంటిమిట్టకు బ్రహ్మోత్సవ శోభ వచ్చింది. నేటి నుంచి మొదలయ్యే కోదండ రామాలయం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు, పనులు పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణం, ఆలయాన్ని దీపాలతో అలం కరించారు. శ్రీరామనవమిపై ప్రచారం కల్పించేందుకు భారీ ఫ్లెక్సీలు, గోడపత్రాలు అంటించారు. హరిత శోభకోసం ప్రత్యేకంగా మొక్కలను తెప్పించారు. కోదండ రామాలయం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 22వ తేదీన జరుగనున్న సీతారాముల కల్యాణ ఘట్టానికి యుద్ధ ప్రాతిపదికన కల్యాణ వేదికను ముస్తాబు చేస్తున్నారు.

కోదండరామస్వామి వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. బుధవారం నుంచి తొమ్మిది రోజులపాటు బ్రహోత్సవాల నిర్వహణకు టిటిడి యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే. ఉదయం 4 నుంచి 6 గంటల వరకు వ్యాసాభిషేకం (మూలవర్లకు అభిషేకం), 7.30 నుంచి 11 గంటల వరకు సర్వదర్శనం, 10 గంటలకు శ్రీరామనవమి ఆస్థానం, స్నపన తిరుమంజనం ఉంటుంది. రాత్రి 8 నుంచి 10 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి.

రేపు ధ్వజారోహణం

ఈ నెల 17న ఉదయం 10.30 నుంచి 11 గంటలకు మిథునలగ్నంలో ధ్వజారోహణం ఉంటుంది. సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు పోతన జయంతి, కవి సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శేష వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనమిస్తారు.

22న శ్రీ సీతారాముల కల్యాణం

ఏప్రిల్ 22వ తేదీన రాత్రి 6.30 నుంచి 8.30 గంటల వరకు సీతారాముల కల్యాణం వేడుకగా నిర్వహిస్తారు. ప్రజలు రూ.750 చెల్లించి కల్యాణంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, రవికె, లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఆ తరువాత తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.

నేడు, రేపు కవి సమ్మేళనం

శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం, శ్రీపోతన జయంతిని పురస్కరించుకుని టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో 17వ తేదీ ప్రముఖ పండితులు శంకర్ భాగవతం ప్రాశస్త్యం, ఎం.నారాయణరెడ్డి గజేంద్రుని ఆక్రందన, డాక్టర్ సుమన 2లో

రేషన్ బియ్యంలో కోత

- కిలో తగ్గించి ఇస్తున్న ఆపరేటర్లు
- ఆందోళనలో కార్డుదారులు

4లో

మాతృ, శిశు మరణాలపై
ప్రత్యేక దృష్టి సారించాలి

- డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో మాతృ,శిశుమరణాలు ఉండకూడదని డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రమాదకర గర్భిణుల సంరక్షణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నమోదవుతున్న ప్రమాదకర గర్భిణులకు ప్రత్యేకమైన సేవలు అందించాలని చెప్పారు. గర్భిణి ప్రసవ, బాలింత సమయంలో సరైన సేవలు అందించాలని తెలిపారు. గర్భ సమయంలో వచ్చే మధుమేహం, రక్త పోటు, రక్తహీనత, దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించాలని పేర్కొన్నారు. 108,102 వాహన సేవలు ఉపయోగించుకోవాలని చెప్పారు. అన్ని రకాల సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించాలని తెలిపారు. జిల్లా టీకాల అధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ మాట్లాడుతూ శిక్షణలో అందిస్తున్న సమాచారం క్షుణ్ణంగా తెలుసుకోవాలని పేర్కొన్నారు. పనిచేసే ప్రదేశంలో ప్రమాదకర గర్భిణులకు నాణ్యమైన సేవలందించాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ పవన్, డాక్టర్ స్వాతి సాయి, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న డాక్టర్ నాగరాజు

ఒంటిమిట్టకు..

(మొదటిపేజీ తరువాయి) మందోదరి హితబోధ, గోపాలకృష్ణ శాస్త్రి సీతా స్వయం వరం, శివశంకర్ రుక్మిణి సందేశం, శివారెడ్డి ఒంటిమిట్ట రామాలయం ప్రాశస్త్యం అంశాలపై కవి సమ్మేళనం నిర్వహిస్తారు. 18వ తేదీ రాంప్రసాద్‌రెడ్డి ఒంటిమిట్ట రామాలయం ప్రాశస్త్యం, వెంకటరమణ హనుమత్ సందేశం, నీలవేణి రంతి దేవుని చరిత్ర, వెంకటేశ్వర ఆచారి శ్రీరామ లక్ష్మణుల సోదర ప్రేమ, మధుసూదన్ శ్రీకృష్ణ లీల, మల్లికార్జునరెడ్డి జానకి సందేశం, నరసింహులు రామరాజ్యం జగన్నాథ్ సుందరకాండ అంశాలపై కవి సమ్మేళనం నిర్వహిస్తారు. శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా 17 నుండి 25వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 నుండి రాత్రి 9 గంటల వరకు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

నామినేషన్ల ప్రక్రియకు..

(మొదటిపేజీ తరువాయి) ఏఆర్వోల ద్వారా సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని నియోజకవర్గాలకు నిర్దేశించిన కౌంట్ మేరా ఇవిఎం, వివి ప్యాడ్, సామగ్రిని భద్రంగా చేర్చాలన్నారు. ముఖ్యంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద టాయిలెట్లు, తాగునీరు, షామియానాలు, పార్కింగ్ ప్లేస్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, సూచిక బోర్డులను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకించి విభిన్న ప్రతిభావంతులకు, సీనియర్ సిటీజన్లు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశించిన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడంపై ఆర్ఒలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందురోజే గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి నామినేషన్ దాఖలకు సంభందించిన గైడ్ లైన్స్ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా నియోజక వర్గాల నుంచి తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు,ఎన్నికల విధులకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

మంచి జరిగి ఉంటేనే ఆశీర్వదించండి

- కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి.అంజాద్ బాషా

ప్రజాశక్తి - కడప

వైసిపి ప్రభుత్వంలో మీకు మంచి జరిగి ఉంటేనే ఆశీర్వదించి తిరిగి వైసిపి అభ్యర్థులను త్వరలో జరగబోవు ఎన్నికల్లో గెలిపించాలని కడప నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం 9వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున కిరణ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 9వ డివిజన్ గంగమ్మ గుడి ఎన్జీవో కాలనీలో పర్యటించి గడప గడపకు వెళ్లి జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలుపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. **వైసిపిలో చేరిన 50 మంది యువత..** 7వ డివిజన్ నుంచి టిడిపికి చెందిన 50 మంది యువకులు సోమవారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి సమక్షంలో వైసిపిలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి వైసిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న పాలనను మెచ్చే ప్రజలు వైసిపి లో చేరుతున్నారని ఈ సందర్భంగా అంజాద్‌బాషా అన్నారు. మంచి చేసేవారికే ప్రజలు ఎప్పటికీ అండగా ఉంటారని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో కృష్ణ తేజ,అబ్దుల్లా, ఇలియాజ్, జోహార్, కార్తీక్ , శ్రావణ్ కుమార్, అలీ, కృష్ణ, ఇస్మాయిల్ ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు రాణా ప్రతాప్, గరుడాద్రి, జయచంద్ర రెడ్డి, తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సమర్నాథరెడ్డి, కోలా కొండయ్య స్థానిక కార్పొరేటర్ గంగరాజు,అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలన పేదలకు వరం

చక్రాయపేట :రాష్ట్రంలో జగనన్న పాలన పేదలకు వరం లాంటిదని వైసిపి మండల ఇన్చార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సురభి గ్రామంలో వడ్డేపల్లి, పోలిశెట్టిపల్లె, దళితవాడ గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. వారికి అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. ప్రతి గడపగడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, ఎంపీటీసీ వేదమూర్తి, సర్పంచ్ శ్రీనివాసులు, సమన్య కర్త ఓబుల్‌రెడ్డి, జెసిఎస్ లోమడ రామాంజనేయరెడ్డి. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎంపీపై ఆరోపణలు తగవు

- డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి

ప్రజాశక్తి -కడప అర్బన్

వైఎస్. షర్మిల, వైఎస్. సునీత నెల రోజులుగా తమపైనా, ఎంపీ అవినాష్‌రెడ్డిపైనా ఆరోపణలు చేయడం తగవని డాక్టర్ దేవి రెడ్డి చైతన్య రెడ్డి అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్య జరిగిన రోజు నుంచి కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. దస్తగిరి స్టేట్‌మెంట్ తప్పు తమపైన ఒక్క ఆధారం కూడా లేదని పేర్కొన్నారు. గూగుల్ టేకౌట్‌లోనూ ఆధారం లేదని చెప్పారు. సునీత, షర్మిలలిద్దరు దస్తగిరి ఆరోపణలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. దస్తగిరి అప్రూవర్ గా మారడానికి పెద్ద కుట్ర జరిగిందని తెలిపారు. స్టేట్మెంట్ ఇచ్చిన తర్వాత అతన్ని అరెస్టు చేయలేదని వాపోయారు. దస్తగిరి యాంటిసిప్రేట్ బెయిల్‌కు సిబిఐ, సునీత అడ్డు చెప్పలేదన్నారు. సిబిఐ, దస్తగిరి, సునీత ముందే ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. దస్తగిరి స్టేట్‌మెంట్‌లో అపద్దాలు ఉన్నాయని చెప్పారు. సిబిఐ ఆధారాలకు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చైతన్యరెడ్డి

స్టేట్మెంట్‌కు చాలా తేడాలున్నాయని పేర్కొన్నారు. లోపల ఉన్న ఎర్రగంగిరెడ్డి డోర్ తీస్తే లోపలికి వెళ్ళామని దస్తగిరి స్టేట్‌మెంట్‌లో అతను చెప్పారు. డోర్ పగులగొట్టి లోపలికి వెళ్ళినట్లు సిబిఐ సేకరించిన ఆధారాల్లో ఉందని పేర్కొన్నారు. చార్జ్‌షీట్‌పై సునీత ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. హత్య తర్వాత వివేకాను దగ్గరగా ఉన్న వాళ్ళే చంపారని చంద్రబాబు చెప్పారన్నారు. సిట్ మొదటి బృందం నివేదికలో కూడా అదే పేర్కొందని తెలిపారు. డోర్ లాక్ పగులగొట్టి లోపలికి వెళ్ళినట్లు ఆధారాలు ఇప్పటి వరకు చార్జ్‌షీట్ లో పేర్కొనలేదని చెప్పారు. వాచ్‌మెన్ రంగన్న స్టేట్‌మెంట్‌కు, దస్తగిరి స్టేట్‌మెంట్‌కు పొంతన లేదని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో వేలలి ముద్రలు ముద్దాయిలలో ఒకరితో కూడా మ్యాచ్ కాలేదని తెలిపారు. ఎర్ర గంగిరెడ్డి ఘటనా స్థలంలో ఉన్నట్లు ఆధారాలు లేవని పేర్కొన్నారు. బెంగుళూరు ల్యాండ్ సెటిల్మెంట్ డాక్యుమెంట్స్ కోసం వెళ్లినట్లు దస్తగిరి చెప్పాడని తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకుండా సునీత ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. వివేకా రెండవ భార్యకు కొంత ఆస్తి రాయించాలని అనుకున్నట్లు షమీమ్ స్టేట్మెంట్‌లో ఉందని తెలిపారు. వివేకా కూడా తన సన్నిహితులతో చెప్పినట్లు తెలుస్తోందని చెప్పారు. ఆస్తి పత్రాల విషయం బయటకు రాకుండా ఉండడానికి బెంగుళూరు సెటిల్మెంట్ డాక్యుమెంట్స్ తెరపైకి తెచ్చారని పేర్కొన్నారు. సిబిఐ అధికారులు తమ విచారణలో చేసిన తప్పులు ఒప్పుకుని నిర్దోషులను విడుదల చేయాలని కోరారు.

నీచ రాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు

షర్మిల ఆరోపణలన్నీచంద్రబాబు స్క్రిప్ట్

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప

నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా చంద్రబాబు మారిపోయారని అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవస్థలను తనకు ఎలా కావాలంటే అలా మార్చుకునే వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. లక్ష్మి పార్వతిని అడ్డుపెట్టుకుని టిడిపిని కబ్జా చేశారని ఆరోపించారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సారి కూటములు తయారు చేస్తారని ఎద్దేవ చేశారు. షర్మిల ఆరోపణలన్నీ చంద్రబాబు రాసి ఇచ్చిన స్క్రిప్ట్ అని విమర్శించారు. తనకున్న ఎల్లో మీడియా ద్వారా అబద్ధాలను నిజం చేయాలనే కుటిల ప్రయత్నం చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌పైనా, ఎంపీ వైఎస్ అవినాష్ పైనా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వివేకా కుమార్తె సునీత చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా తయారైంది అని అన్నారు చిన్న వయసు నుంచి అవినాష్ అంటే ఏంటో అందరికి తెలుసు అని అన్నారు. 2019లో ఎంపీ గా

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి

వైఎస్ అవినాష్ విజయం కోసం వైఎస్ వివేకా కృషి చేశారని అని చెప్పారు. వాస్తవాలు పక్కదారి పట్టించి దుష్ప్రచారం ప్రజల్లోకి తీసుకుని పోతున్నారని వాపోయారు. వివేకా హత్యకేసును చంద్రబాబు రాజకీయాల కోసం వాడుకుంటున్నారు అని అన్నారు. షర్మిల రాజకీయ పోరాటం చేసేందుకు వచ్చారా, లేక వ్యక్తిగత ప్రయోజనాల కోసం వచ్చారో స్పష్టం చేయాలి అన్నారు.చంద్రబాబునాయుడుకు ఓటమి భయం పట్టుకుందని పేర్కొన్నారు. ఈఎన్నికల్లో 30 సీట్ల వరకు రూ. కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ సురేష్ బాబు, డాక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

లీజు పేరుతో స్థలం దారాదత్తం

- బిషప్ ఇంటిని ముట్టడిస్తాం

- ఫాస్టర్లు, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఎస్ఐ గ్రౌడ్, స్కూల్ స్థలాన్ని లీజు పేరుతో ఇతరులకు దారాదత్తం చేయడం గర్హనీయమని, బిషప్ తీరుకు నిరసనగా ఆయన ఇంటిని ముట్టడిస్తామని ఫాస్టర్లు, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం సిఎస్ఐ స్కూల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు ఐక్యతరావు, దేవసహాయం, జాకోబ్ ఫ్రాంక్, సిపిఎం సీనియర్ నాయకులు నారాయణ, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి.ఆర్.వి.ప్రసాద్, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు గుర్రప్ప మాట్లాడుతూ ఇప్పటికే సిఎస్ఐ ఆస్తులు అన్యాక్రాంతమై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు గ్రౌండ్ స్థలాన్ని ఇతరులకు లీజు పేరుతో విక్రయించారని, ఇప్పుడు స్కూల్ స్థలాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. లీజుపేరుతో బిషప్ స్థలాన్ని అమ్మేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణ పనులకు గుంతలు కూడా తీశారని చెప్పారు. ఈ విషయంలో పోరాటాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో రెవరెండ్ కె.సుబుద్ధి, కె.ప్రభాకర్, ట్రస్టు సభ్యులు బండి రవికుమార్, భాస్కరరావు, రాజన్న, ఏసురత్నం, సిఎస్ఐ సెంట్రల్ చర్చి సభ్యులు కరుణాకర్, లోక్ సత్తా అధ్యక్షులు దేవకృష్ణ, జర్నలిస్టు అంజి, దూదేకుల సంఘం నాయకులు రసూల్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సిఎస్ఐ స్కూల్‌లో నిర్మాణాలకు తీసిన గుంతలు పరిశీలిస్తున్న ఫాస్టర్లు, నాయకులు

జగన్నాటకాలు ఆపాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం కోసం ఎంతకైనా దిగజారుతారని, 2019లో కోడికత్తి, ఇప్పుడు రాయితో దాడి అంటూ చేస్తున్న నాటకాలు ఆపాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ హితవుపలికారు. టిడిపి శ్రేణులు దాడి చేశారని కొత్త డ్రామాలకు తెరలేపడం హేయమైన చర్య అన్నారు. సోమవారం హరి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. పరదాల మాటున ఉన్న సిఎం ఒక్కసారిగా జనాల్లోకి వచ్చి కొత్త డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్‌పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి పోలీసులకు జనసైనికులు అప్పగించారని తెలిపారు. జగన్ కనుసన్నల్లో ఉన్న పోలీ సుశాఖ ఎందుకు నిందితున్ని పట్టుకోలేక పోయిందని ప్రశ్నించారు. ఎన్ని డ్రామాలాడినా వచ్చేది టిడిపి కూటమి ప్రభుత్వమే అన్నారు. సమావేశంలో నాయకులు మల్లేష్, కుప్పాల వెంకటసుబ్బయ్య, పీరయ్య, రామప్రసాద్ పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపునివ్వాలి

ప్రజాశక్తి - కడప

కళాకారులకు, కళాభిమానులకు గుర్తింపు ఇవ్వాలి అని ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ గాయకులు బాషా అన్నారు. సోమవారం సాయంత్రం ఆర్కే సేవా సమితి ఆధ్వర్యంలో జి. రామారావు వీధిలోని బాషాఆర్ట్స్ అసోసియేషన్ కార్యాలయంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో ఎంతోమంది కళాకారులు, కవులు, రంగస్థలం కళాకారులు ఉన్నారన్నారు. 2007వ సంవత్సరం అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కందుకూరి వీరేశ లింగం పంతులు జయంతిన ప్రతి సంవత్సరమూ ఏప్రిల్ 16న రంగస్థలం నాటక దినోత్సవం నిర్వహిస్తూ వచ్చేవారు అన్నారు. కానీ ప్రస్తుతం వాటిని జిల్లా అధికారులు మరిచారన్నారు. రాబోవు రోజులలో జిల్లా అధికారులు రంగస్థలనాటక దినోత్సవం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో రాయల్ సేవా సమితి అధ్యక్షులు రాయల్ అబ్దుల్ కరీముల్లా. కాలియా పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి

సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియలో పిఒ, ఎపిఒ, సెక్టోరల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి డైట్ స్కూల్‌లో రాయచోటి శాసనసభ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ రంగస్వామి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం పిఒలు, ఎపిఒలు, సెక్టోరల్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కోసం నియమించిన పిఒలు, ఎపిఒలు, సెక్టోరల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకొని, వారికి కేటాయించిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణ కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎన్నికల్లో పిఒలు, ఎపిఒలు పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. శిక్షణలో అందించే ప్రతి అంశంపై పూర్తి స్పష్టతతో తెలుసుకొని ఉండాలని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలుంటే శిక్షణలో మాస్టర్ ట్రైనర్‌లను అడిగి సందేహ నివృత్తి చేసుకోవాలని చెప్పారు. సజావుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. రాయచోటి శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి కేటాయించిన అధికారులు ఎన్నికల విధులపై రెండు రోజులు పాటు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పిఒలు, ఎపిఒలు, సెక్టోరల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అభిషిక్త్ కిషోర్

CHANGE OF NAME

I ,Syamanaboyana Venkata Ramana (Old Name), S/o Syamanaboyana Subbaiah R/o 5/31, Kotthapalli, agraharam, Kommanavari palli, Pullampeta mandal, Pin - 516107 ANNAMAYYA (Dist), AP. I have been changed my name as Syamanaboyina Venkata Ramana S/o Syamanaboyina Subbaiah (New Name).

IN THE COURT OF Addl. SENIOR CIVIL JUDGE : KADAPA

O.S.No. 248/2016

Sangaraju Lavanya, W/o Mohan Raju, D.No. 56/2-8-23, Santhi Nagar, Akkayapalli, Kadapa city. **...Plaintiff**

Vs

D7. Gajjala Venkata Praveen Kumar Reddy, S/o Chennakesava Reddy, D.No.59/445-7, Nabikota, Akkayapalli, Kadapa City.

...Defendant No.7

నోటీసు

పై నెంబరులో వాది, ప్రతివాదులపై భాగపరిష్కారము కొరకు దావా దాఖలు చేసినది. 7వ ప్రతివాది నోటీసుకు గాను 23.4.2024 తేదికి వాయిదా వున్నది. సదరు ప్రతివాదికి ఆక్షేపణలున్న, పై కోర్టులో ఉదయం గం.10.30లకు వాయిదాకు హాజరయి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షములో ఎక్సపార్టీగా తీర్మానించబడును.

పి.వి.సుధాకర్
వాదితరపు అడ్వకేటు

రాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.No.11/2024

నారపురెడ్డి రామచంద్రారెడ్డి తండ్రి నరసింహారెడ్డి 44సం॥, వ్యవసాయం, ఆడపూరు గ్రామం, నందలూరు, మం॥, అన్నమయ్య జిల్లా. **...వాది**

ఇండ్లూరు లక్ష్మీరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి, 26 సం॥, వ్యవసాయం, పున్నాటివారిపల్లె గ్రామం, ఓబులవారిపల్లె మండలం, అన్నమయ్య జిల్లా.

...ప్రతివాది

పైన తెలిపిన వాది ప్రతివాదియైన మీపై ప్రోనోటు బాకి రూ.1,29,000/-లకు గాను పై కోర్టులో దావా వేసియున్నాడు. మీకేమైనా ఆక్షేపణలు ఉన్నయెడల కోర్టులో 13-05-2024 తేదీన ఉ॥10-30 గం॥లకు హాజరై తెలుపగోరడమైనది. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
ఓ.వి.కృష్ణారెడ్డి, ఎం.ఏ.,ఎల్.ఎల్.బి.,
న్యాయవాది,
నందలూరు.

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM

O.S.No. 11/2021

Thota Siddaiah, son of Thota Pedda Balaiah, Residing at Maheswara Nagar, Yerraguntla Town, Kadapa Distrct.

...Plaintiff

Vs

Yalakamani Subhan@Subahan, son of Imam Khasim, Residing at Door No.54/412-A-2, Kothapeta, Rayachoti, Town and Mandal, Kadapa District.

...Defendant

SUMMON

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన నీకు దావా సమను తీసుకొనుటకు రాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వు చేసివున్నారు. అట్టి ఉత్తర్వు మేరకు నీవు గాని, మీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు అగుటకు 01.05.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసివున్నారు. మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల రాజశ్రీ కోర్టు వారు మిమ్మల్ని పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 01.05.2024
స్థలము : కమలాపురం

B. NARAYANA REDDY
వాది తరపు న్యాయవాది, కమలాపురం.

LOSS OF DOCUMENTS

Patan Khaja, S/o Patan Hakeem Khan, tt4-190,Eswaramma Colony, Kothapalli Panchayath, Madanapalle Post & Mandel, Annmayya Dt. AP-517325, Here with declare that I have lost original sale deed documents bearing no's 1141/ 2005 at my house shifting, If any one found please contact above address. to day onwards I used to certificates copies sale deed documents for my property transaction.If any one found and used that above original documents become illegal and void transaction and my self taking loan from "VERITAS FINANCE" Madanapalle Branch by pledging my C/copy of Sale deed Doc.No: 1141/2005.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందలూరు

O.S.No. 141/2022

భీమిశెట్టి లక్ష్మయ్య టీచర్, S/o సుబ్బరాయుడు, పుత్తనవారి పల్లె గ్రామము, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా.

...పిటీషనరు/DHR

Vs

మహంకాళి విజయ్ కుమార్, S/o Late మహంకాళి వెంకట నరసయ్య, వయస్సు :38 సం॥, పుత్తనవారిపల్లె గ్రామము & పోస్టు, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా.

...ప్రతివాది

నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై తెలిపిన కోర్టు నందు పై తెలిపిన నంబరు గల పిటిషన్ దాఖలు చేసియున్నాము. మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నచో వకీలు ద్వారా గానీ, స్వయంగా గానీ హాజరై తమ యొక్క విన్నపము 18-04-2024వతేదీన ఉదయం 10:30 గంటలకు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందలూరు నందు హాజరై తమ యొక్క విన్నపము తెలియజేయవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
నారాయణ జల్లి
అడ్వకేట్/నోటరీ,
రాజంపేట,
సెల్:96424 12242.

మహారాజరాజశ్రీ రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No.159/2014

మద్దిరెడ్డి వాణి భర్త కృష్ణారెడ్డి వయసు 36 సం॥, వడిశల వంక పల్లె H/o గోరన్ చెరువు గాలివీడు మండలం.

...వాది

Vs

D18. శెట్టి పల్లె వేణు మాధవరెడ్డి S/o నరసింహారెడ్డి వయసు 45 సం॥, శెట్టివారిపల్లె గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా.

D24. రేపన శివమ్మ W/o రామచంద్ర వయసు 55 సం॥, పెద్ద వడ్డేపల్లి కోటకాడపల్లి (పోస్ట్), పెరంపల్లి గ్రామం, గాలివీడు మండలం అన్నమయ్య జిల్లా.

...ప్రతివాదులు

D25. వల్లెపు గంగోజమ్మ, S/o నాగరాజా వయసు 45 సం "సిద్ధారెడ్డి గారి పల్లి యర్రబొమ్మనపల్లి కుమార కాలువ పోస్ట్ చక్రాయపేట మండలం కడప జిల్లా.

దావా సమన్లు

పై నెంబర్ యెక్క దావా వాది ప్రతి వాదులపై బాగా పరిష్కారములు కొరకు డాక్యుమెంట్స్ రద్దు కోరుతూ దావా దాకాలు చేసియున్నారు.18వ ప్రతివాది 24,25వ ప్రతివాదులు అయిన మీరు 19-4-2024 తేదీన ఉదయం 10:30 గం॥లకు సదరు కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనివలెను లేనిచో మీ పరోక్షమును తీర్మానించబడును.

K.ఈశ్వరయ్య,M.Com.,B.L.,
వాది తరుపున న్యాయవాది
రాయచోటి, అన్నమయ్య జిల్లా.

ఇంటింటి ప్రచారంలో షాజహాన్‌బాషా సతీమణి

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని చోక్కాండ్లపల్లి పంచాయతీలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మదనపల్లి టిడిపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా సతీమణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మదనపల్లెలో టిడిపి జండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో మహిళామణులకు అన్నివిధాల అనుకూలమైన పథకాలు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు ప్రకటించారన్నారు. కార్యక్రమంలో రామసముద్రం సర్పంచ్ జి.కవితమ్మ, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ రమేష్, సిసి వెంకటరమణ పాల్గొన్నారు.

బిసిలే టిడిపికి వెన్నెముక

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

బిసిలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలాంటి వారని మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా అన్నారు. సోమవారం జయహో బిసి కార్యక్రమానికి నిర్వహించారు. టిడిపి నాయకులు తవళం రాజన్న, మల్లప్ప, జయన్న, సుధాకర, శ్రీపతి, జగదీష్, మల్లికార్జున, షఫీ ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చుతూ, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నిమ్మనపల్లి బస్టాండ్ కూడలి నుంచి కందూరు రోడ్డు, తవళం క్రాస్, దిగువ వీధి, పాత బస్టాండు మీదుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, సభా స్థలానికి చేరుకున్నారు. ప్రజలకు ఆప్యాయంగా అభివాదం తెలుపుతూ, ఉమ్మడి కూటమిల అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ప్రజలు ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్మనపల్లె నాయకులు, కార్యకర్తలు, ప్రజలు చూపుతున్న ప్రేమ ఆదరణ చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. గతంలో తాను చేసిన అభివృద్ధిని నేడు ప్రజలు నేరుగా వివరిస్తుంటే ఆనందం వేస్తుందని, ప్రజలకు సేవ అందించడంలో తాను ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తవళం సర్పంచ్ రెడ్డప్ప, మాజీ సర్పంచ్‌లు మల్లప్ప, రఫీ, శ్రీరాములు, రమణ, లక్ష్మన్న, రమణ, నాయకులు మేష రామకృష్ణ, అలీ ఖాన్, రెడ్డప్ప పాల్గొన్నారు.

వైసిపిలో 80 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పెద్దతిప్పసముద్రం మండలం టి.సదుంకు చెందిన 80 కుటుంబాలకు చెందిన 150 మంది ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమ పాలనతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. కులమత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపిదేనన్నారు. ఆయన పాలన పట్ల ప్రజలే కాకుండా ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఆకర్షితులవుతూ పార్టీలో చేరుతున్నారన్నారు. కూటమి ఎన్ని ఎత్తుగడలు వేసినా మరోసారి ఏపిలో ఫ్యాన్ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. అనంతరం పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సంతోషంగా జీవిస్తున్నారని, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందజేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపు, ద్వారకనాథరెడ్డి విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కొండ సిద్ధార్థ, మాజీ సర్పంచ్ లియాకత్ అలీ ఖాన్, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, పెద్దతిప్పసముద్రం మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సారా స్థావరంపై దాడి చేస్తున్న పోలీసులు

400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నాటుసారా తయారీ స్థావరాలపై నిమ్మనపల్లి పోలీసులు, ఎస్ఎస్‌బి పోలీసులు, ఎస్ఐ లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో తవళం గ్రామంలోని చింతలవారిపల్లె, శ్రీరాంపురం పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా కార్డెన్ సెర్చ్‌ను సోమవారం ఉదయం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో నాటు సారా తయారీ స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి సారా తయారీ, రవాణా, విక్రయాలపై ఉక్కు పాదం మోపుతున్నామని అన్నారు. అసాంఘిక శక్తుల అణచివేతే తన లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం తెల్లవారుజామున తవళం గ్రామంలోని చింతలవారిపల్లె, శ్రీరాంపురం సమీపంలోని ప్రాంతాలలో ఎస్ఎస్‌బి పోలీస్ సిబ్బంది, స్థానిక పోలీసులు కార్డెన్ సెర్చ్ తనిఖీలను చేపట్టినట్లు వివరించారు. విస్తృత తనిఖీలలో భాగంగా నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. మండలంలో అసాంఘిక శక్తుల పైన, నాటుసారా తయారీకి పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సారా తయారీకి పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, పదేపదే నాటు సారా కేసుల్లో పట్టుబడే వారిపై పీడీ యాక్ట్ కేసులను సైతం నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి, రాజేష్, శ్రీరాములు, సంతోష్, ఎస్ఎస్‌బి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కురబలకోట మండలంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి కథనం మేరకు వివరాలిలా వున్నాయి.. కురబలకోట మండలం, కొత్తపల్లికి చెందిన మహేశ్వర్‌రెడ్డి, వేణుమాధవ్ ఊరికి సమీపంలోని వాటర్ ప్లాంట్‌కు మినరల్ వాటర్ తీసుకురావడానికి వెళ్లారు. నీళ్ల పట్టుకుని తిరిగి ఇంటికి వస్తుండగా దారిలో టెంపో అడ్డురావడంతో ప్రమాదవశాత్తు బైకులోంచి పడి అపస్మారకస్థితికి చేరుకున్నారని ఎస్.ఐ తెలిపారు.అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

ఇద్దరు సారా విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నాటు సారా విక్రయస్థావరంపై సోమవారం నిమ్మనపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి 30 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సి.లోకేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం రాచవేటివారిపల్లె పంచాయతీ రాచవేటివారిపల్లెకు చెందిన పిల్లి నారాయణ, పిల్లి రెడ్డిశేఖరపల్లెకు సమీపంలో సారా విక్రయిస్తుండగా ఎస్ఐ తన సిబ్బందితో కలిసి దాడులు చేసి వారి వద్ద నుంచి 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. నాటు సారా విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. మండలంలో నాటుసార తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ కానిస్టేబుల్ రాజేష్, శ్రీరాములు, సుధాకర తదితరులు పాల్గొన్నారు.

నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్ఐ లోకేష్‌రెడ్డి

కాంగ్రెస్ విజయం తథ్యం : తులసిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు రోజురోజుకూ ఆదరించడం ఎక్కువైతుందని ఆ నమ్మకంతోనే బద్వేల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ అభ్యర్థి విజయ జ్యోతి గెలుపు ఖాయం అని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని అన్వర్ హాస్పిటల్ ఆవరణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటు ఉండే 9 పథకాలు తీసుకొస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులకు రూ. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని, మహిళలకు వంట గ్యాస్ రూ. 500 లకే సరఫరా చేస్తారని చెప్పారు. రూ. ఐదు లక్షలతో ఇల్లు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. యువతి యువకులకు లక్షల 50 వేలఉద్యోగాలు, ప్రతి ఇంటిలో ఒకరు లేదా ఇద్దరికి రూ. 4 వేల పింఛన్ అందిస్తామని వివరించారు. వికలాంగులకు ఇంటివద్దే పింఛన్ పంపిణీ చేస్తామని, కుటుంబానికి ఆసరాగా ప్రతి మహిళకు రూ. 8500 ఇస్తామని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో ఐదు పథకాలు, ఆరు పథకాలతో తెలంగాణలో, ఎపిలో 9 పథకాలతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం అభ్యర్థి విజయ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ అవసరం చాలా ఉందని, బద్వేల్ నియోజకవర్గంలో తనకు, కడప ఎంపీ స్థానానికి షర్మిలకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు అన్వర్, సిపిఎం నాయకులు భైరవప్రసాద్, సిపిఐ నాయకులు, పిడుగు మస్తాన్, రవికుమార్, కేశవ వీరయ్య, కాంగ్రెస్ నాయకులు శామీర్ శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ బియ్యంలో కోత

- కిలో తగ్గించి ఇస్తున్న ఆపరేటర్లు

- ఆందోళనలో కార్డుదారులు

ప్రజాశక్తి-బి. కోడూరు

పేదలకు ఇచ్చే రేషన్ బియ్యంలో కోత విధిస్తున్నారు. ఈనెలలో కిలో తగ్గించి ఇవ్వడంతో ప్రజలు నివ్వెర పోతున్నారు. ప్రభుత్వం అందించే రేషన్ బియ్యంలో కోత విధించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మండలంలోని పది పంచాయతీలకు సుమారు వెయ్యి రేషన్ కార్డులున్నాయి. ప్రతి కార్డుదారుడికీ కిలో బియ్యం కోత విధించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రేషన్ సరఫరా ఆపరేటర్లను ప్రశ్నిస్తే తమకు సంబంధం లేదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచుతున్నామని సమాధానమిస్తున్నారు. వెయ్యి కార్డులకు, సుమారు వెయ్యి కిలోల బియ్యం కోత విధించారు. పైగా కిలో బియ్యం కోత పెట్టడంతోపాటు , రాగిపిండికి డబ్బులు తీసుకుంటున్నారని కార్డుదారులు వాపోతున్నారు. ఇదెక్కడి న్యాయమో అర్థం కావడం లేదని పేర్కొన్నాపరు. ప్యాకింగ్ ఖర్చుల కోసం పేదలకు సరఫరా చేసే బియ్యంలో కోతవిధించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ ఈనెలలోనే ఇలా పంపిణీ చేయాలని ఆదేశాలు న్నాయని పేర్కొన్నారు. ఇచ్చే అరకొర రేషన్‌లోనూ కోత విధిస్తే తాము ఎట్లా బతికేదని పేదలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రేషన్ బియ్యంలో కోత విధించకుండా సక్రమంగా పంపిణీ చేయాలని కోరుతున్నారు.

కందుల శివానందరెడ్డికి నివాళి

కందుల విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాజేశ్వరమ్మ, చంద్ర ఓబుల్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

కందుల విద్యా సంస్థల అధినేత, మాజీ ఎంఎల్ఎ, ఎంఎల్‌సి, ప్రముఖ పారిశ్రామికవేత్త కందుల శివానందరెడ్డి 75వ జయంతి పురస్కరించుకుని కళాశాల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్‌రెడ్డి, ఎండి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి నివాళులర్పించారు. సోమవారం విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమలోని పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే సమున్నత ఆశయంతో ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలను 1980లో స్థాపించారని పేర్కొన్నారు. విద్యను, ఉపాధి అవకాశాలను కల్పించిన సంస్థ కెఎస్ఆర్ఎం కళాశాల అధినేత కందుల శివానందరెడ్డి అన్నారు. కేక్ కటింగ్ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్, కెఎల్ఎం మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.రత్నమ్మ, కెఒఆర్ఎం కళాశాల కార్యదర్శి లికితరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, డీన్లు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తనయుని విజయం కోసం తండ్రి ప్రచారం

రామాపురం : ప్రచారం చేస్తున్న గడికోట మోహన్‌రెడ్డి

కలకడ : ప్రచారం నిర్వహిస్తున్న మండిపల్లి సతీమణి హరితమ్మ

ప్రజాశక్తి-రామాపురం

తనయుని గెలుపు కోసం తండ్రి ప్రచారం చేస్తున్నారు. తన కుమారుడు శ్రీకాంత్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీలో సోమవారం శివాలయం పూజలు నిర్వహించి గోపగుడిపల్లి కస్బా గొల్లపల్లి అడపాల మాలపల్లి, కాంపల్లి, కాంపల్లి దళితవాడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి కోసం తన కుమారుడు శ్రీకాంత్ రెడ్డిని ఐదవ పర్యాయం గెలిపించాలని, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని అత్యధిక స్థానాలతో గెలిపించాలని కోరారు ఆయన వెంట మండల వైసిపి కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, జడ్‌పిటిసి మానస వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, కన్వీనర్లు, గృహ సారధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భర్త గెలుపు కోసం భార్య..

కలకడ: భర్త గెలుపు కోసం భార్య ప్రచారం నిర్వహిస్తున్నారు. రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరితమ్మ సంబేపల్లి మండలం ఎస్ సోమవరం పంచాయతీ దేవలంపేట, అగ్రహారం గ్రామాలలో పర్యటించి తన భర్త రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించేందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తమ్ముడు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం ఆయన అక్కలు శ్రీలత, శ్రీవిద్య కూడా ప్రచారంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. **వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక..** సంబేపల్లి మండలం ఎస్. సోమవారం పంచాయతీ దేవళంపేటలో పలువురు వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. దేవలంపేట గ్రామంలోని కోళ్ల సయ్యద్ సాహెబ్ కుటుంబంలోని అన్నదమ్ములు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. అదే గ్రామానికి చెందిన మాసం సాహెబ్, లేట్ బిరం ఖాన్ కుటుంబ సభ్యులు వైసిపి నుంచి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

ఉమెన్స్ కళాశాల సావనీర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల స్వర్ణోత్సవాల్లో భాగంగా కళాశాల సావనీర్‌ను సోమవారం ప్రిన్సిపల్ డాక్టర్ ఆవిష్కరించారు. 50 సంవత్సరాల చరిత్రను పుస్తక రూపంలో ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలను స్వాతంత్ర్య సమరయోధులైన కోటిరెడ్డి రామసుబ్బమ్మ, కోటిరెడ్డి గొప్ప ఆలోచనలతో 1973వ సంవత్సరంలో తాత్కాలిక భవనంలో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కొన్ని కోర్సులతో ప్రారంభమైన కళాశాల ఇప్పుడు 14 గ్రాడ్యుయేషన్ కోర్సులతో పాటు ఎం.ఎ, ఎంఎస్‌సి రెండు పీజీ కోర్సులను కూడా అందిస్తున్నామని తెలిపారు. పూర్వ విద్యార్థులు అనేక రకాల ఉన్నత పదవులలో పని చేస్తున్నారని చెప్పారు. కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాతో అన్ని రకాల అవకాశాలను విద్యార్థులకు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

సావనీర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ సలీంబాష

సంక్షేమ పథకాలు వివరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నూరు

ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను, మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని, అందుకు వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బూత్ కమిటీ సభ్యులు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని వైసిపికి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బ్రాహ్మణ వీధిలో వైసిపి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, పార్టీలకతీతంగా కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లల్లో రాష్ట్రంలో సుస్థిర పాలన ప్రజలకు చేరువ చేశారన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఒంతకొమ్మదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామాంజనేయులు రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ జివిఎన్. భాస్కర్ రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ బాబు, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌విఎస్ఆర్, వైసిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, జెసిఎస్ మండల కన్వీనర్ నిరంజన్ రెడ్డి, శ్రీనివాసరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి (చిన్న బాబు) అన్వర్‌బాషా, అబ్దుల్ రబ్, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఓ వెంకటేశ్వర్లు

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : ఆర్ఓ

- 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఎన్నికలకు సంబంధించి అన్ని పోలింగ్ బూత్‌ల్లో ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన ఆర్డిఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని, 29వ తేదీన నామినేషన్ ఉప సంహరణలు ఉంటాయని తెలిపారు. పోలింగ్ 13వ తేదీ ఉదయం7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొన సాగుతుందని తెలిపారు. పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లకు అన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎంసిసి ఫిర్యాదులకు సంబం ధించి నలుగురు ఉద్యోగులపై చర్యలు తీసు కున్నామన్నారు. జేఎన్టీయూలో ఈవీఎంలకు సంబంధించి పరిశీలిం చామ న్నారు. పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ఫారం-12 ఉంద న్నారు. సిక్స్, సెవెన్ ఫారాలు తీసు కోవడం జరగదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కూడా సమావేశం నిర్వహిం చామని ఆయన తెలిపారు.

కందుల శివానందరెడ్డి చిరస్మరణీయులు

వేంపల్లె : రాయలసీమలో ఉన్న వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి, విద్య అవకాశాలు కల్పించిన కందుల శివానందరెడ్డి చిరస్మరణీయులని ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు అన్నారు. సోమవారం కందుల శివానందరెడ్డి 75వ జయంతిని పురష్క రించుకొని వేంపల్లెలోని కందుల ఐటిఐలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సి పల్ ప్రసాద్‌రావు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది నాయకులు జిల్లాలో ఉన్నప్పటికీ వారిలో ప్రత్యేకశైలి, గుర్తింపు కలిగిన నాయకుడు శివానందరెడ్డి అని కొనియాడారు. అటు పారిశ్రామిక వేత్తగా, ఇటు విద్యాదాతగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలోను, రాజకీయ రంగంలోను, సేవా భావంలోను అయన సేవలు అమోఘమన్నారు. రాయ లసీమలోనే మొదట ప్రయివేటు రంగంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉజ్వలమైన భవిష్యత్తును కల్పించారని తెలిపారు. 1979లోనే జిల్లాలో మొట్ట మొదటిగా ఐటిఐని స్థాపించిన ఘనత కందుల కుంటుబీలదేనని చెప్పారు. విద్యాభివృద్ధిలో శివానందరెడ్డి కృషి మరవలేనిదని చెప్పారు. కార్యక్రమంలో ఐటిఐ సిబ్బంది అమర్నాథరెడ్డి, ప్రభాకర్ నాయుడు, ఉత్తమ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహరెడ్డి, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న విఓ సస్పెన్షన్

చక్రాయపేట : మండలంలోని కల్లూరు పల్లి గ్రామపంచాయతీ విఓ-1 గ్రామ సమైక్యలో విఓగా పనిచేస్తున్న రామభద్రప్ప నాయుడును విధి నుంచి సస్పెండ్ చేస్తూ మండల సమైక్య ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 12న భద్రప్ప నాయుడు పులివెందులలో షర్మిలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ విషయాన్ని కొందరు ఫొటోలు తీసి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ విషయం రుజువు కావడంతో సస్పెన్షన్ చేశారు.

గుక్కెడు నీటి కోసం పొలాలకు పరుగులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని బద్రిపల్లె ఎస్సీ కాలనీలో నాలుగు రోజులుగా తాగునీటి కోసం ప్రజలు పంట పొలాల్లోని మోటార్ల దగ్గరకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు మండే ఎండలు మరోవైపు తాగునీటి ఎద్దడి గ్రామాల ప్రజలను కలవర పెడుతున్నాయి. నాలగు రోజుల క్రితం పంచాయతీ బోరు మోటరు చెడిపోయింది. పంచాయతీ అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారు. దీంతో ప్రజలు చేతిపంపులు, గ్రామ సమీపంలోని పంట పొలాల్లో రైతులు పంటల మోటర్లు ఆడించిన సమయంలో నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి. కొంతమంది యువత పంట పొలాల్లోని బోర్ల వద్దే స్నానాలు చేస్తూ కనిపించారు. పంట పొలాల్లో కూడా బోర్లకు సరిగా నీరు రాకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలకే మీరు కష్టంగా ఉంది. దీంతో ప్రజలు పొలాల్లోకి వెళ్ళినప్పుడు రైతుల నుంచి చీత్కారాలు తప్పడం లేదు. తాగు నీటి కోసం అన్ని రకాల అవస్థలు పడాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామంలో చెడిపోయిన బోరు మో టార్‌కు వెంటనే మరమ్మతులు చేయించి, నీటి సరఫరా జరిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. చేతిపంపులకు అరకొర నీరు వస్తుండడంతో సమస్య కాస్త తక్కువగా ఉందని, లేదంటే నీటి కోసం చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు పేర్కొన్నారు.

భద్రిపల్లె ఎస్సీ కాలనీ సమీపంలోని పంట పొలాల్లో నీరు తెచ్చుకుంటున్న ప్రజలు

అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం

విన్యాసాలు ప్రదర్శిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వేసవికాలంలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరమని సహాయ జిల్లా అగ్నిమపక అధికారి రఘునాథ్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం స్థానిక శివాలయం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, రాజీవ్ సర్కిల్‌లో సిబ్బంది వాటర్ డెమో ద్వారా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇందులో లాంగ్ బ్రాంచ్, షార్ట్ బ్రాంచ్, ఆక్రాన్ నాజిల్, డిఫ్యూసర్ బ్రాంచ్, ట్రిపుల్ పర్పస్ నాజల్, పొగనిండిన ప్రదేశాలలో వాడే రివాల్వింగ్ బ్రాంచ్, ఫోం బ్రాంచ్ మొదలగు పరికరాలు పనిచేయు విధానం వాటర్ డెమో ద్వారా చూపిం చారు. అనంతరం అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్

పులివెందుల టౌన్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం పట్టణంలోని వైయస్సార్ సర్కిల్‌లో లీడింగ్ ఫైర్‌మాన్ ఎల్.రామకృష్ణ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు, ఇతర ఎలక్ట్రికల్ సామాన్లు దూరంగా ఉంచాలన్నారు. పక్క మీద పడుకుని సిగరెట్లు తాగడం కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా అజాగ్రత్తగా పారవేయవద్దని సూచించారు. అగ్ని ప్రమాదం జరిగితే ఆర్పడానికి ఎల్లవేళలా కొంత నీటిని ఇంటిలో నిల్వ చేసుకోవాలని తెలిపారు. అనంతరం వారు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఎల్‌సి ఇన్‌ఛార్జి ఎల్.రామకృష్ణ, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

బీరం పాఠశాలలో ఘనంగా ప్రపంచ కళా దినోత్సవం

ప్రజాశక్తి - ఖాజీపేట

కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో ప్రపంచ కళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆర్ట్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్‌పర్సనఖ్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా యోగివేమన యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ డాక్టర్ కె.మృత్యుంజయ రావు, గ్రూప్-1 ఆఫీసర్ బీరం శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. మొదటగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన వివిధ రకాల కళాకృతులను, అందమైన చిత్రాలను, విభిన్న సంస్కృతులకు చెందిన అపురూప కళాఖండాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాదినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రగా జరిగింది. సమావేశంలో తాగునీటి, పారిశుధ్య సమస్యలు, వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, ఈవోపీఆర్డీ రంతుల్లయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడండి

లింగాల : వేసవికాలం మొదలైంది దీంతో మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపిడిఓ జ్యోతిష్ణ సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఏ పంచాయతీలోనైనా తాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ముందుగానే నీటి సమస్య గురించి తెలియజేస్తే ఈ సమస్యలు ఎన్నికల అధికారికి వివరించి, నీటి సమస్యలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కాలేదు. కేవలం మండల స్థాయి అధికారులు మాత్రమే హాజరయ్యారు.

అరటి పంట దగ్ధం : రూ.4.50 లక్షలు నష్టం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మండల పరిధిలోని ఇ కొత్తపల్లి గ్రామానికి చెందిన ముచ్చుకుంట్ల ఓబుల్ రెడ్డి అనే రైతుకు సంబంధించిన 2.50 ఎకరాల అరటి పంట, డ్రిప్ పరికరాలు దగ్ధమయ్యాయి. దాదాపు రూ.4.50లక్షల నష్టం కలిగింది. రైతు ఓబుల్‌రెడ్డి వివరాల మేరకు.. కొత్తపల్లి గ్రామంలో తాను రెండు ఎకరాల 50 సెంట్లలో అరటిపంట సాగు చేశానని, సోమవారం ఉదయం ఎవరో గుర్తులేని వ్యక్తులు నిప్పంటించారని తెలిపారు. ప్రమాద విషయాన్ని ఫైర్ అధికారులకు సమాచారమివ్వంగా వారు వచ్చి మంటలు అదుపు చేశారన్నారు.

ప్రాణాలను కాపాడే రక్తదానం గొప్పది

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు

ప్రాణాలను కాపాడే రక్తదానం చాలా గొప్పదని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్షణ్‌మోరే తెలిపారు. స్థానిక బిజిఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటమ్మ అను వృద్ధురాలికి ఏ-పాజిటివ్ రక్తం అవసరం కాగా, సమాచారం అందుకున్న మోరే వెంటనే స్పందించారు. శ్రీరాం చిట్స్‌లో పనిచేస్తున్న రవీంద్రకుమార్ ఫౌండేషన్ సభ్యుడు ద్వారా రక్తదానం చేయించారు. రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రచారం చేస్తున్న వైఎస్ యువరాజ్ రెడ్డి, నాయకులు

ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే సిఎం జగన్ ధ్యేయమని వైసిపి నాయకుడు వైఎస్ యువరాజ్ రెడ్డి, సతీష్‌కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఆయ్యవారిపల్లె, అలవలపాడు గ్రామాల్లో సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. గత ప్రభుత్వ పాలనలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అయ్యవారిపల్లి సర్పంచ్ పావని రామగంగిరెడ్డి, ఉప సర్పంచ్ బయపురెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, మాజీ సర్పంచులు ప్రసాద్ రెడ్డి, పాలేటిరెడ్డి, ఉత్తయ్య, రవిశంకర్ గౌడ్, చాను, ముత్యాల ఆంజనేయులు, భారతి, మటన్ బాబా, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

గోపవరం పంచాయతీలో ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

గోపవరం పంచాయతీలోని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ద్వారకా నగర్, కాల్వకట్ట వీధిలో ప్రతి గడపకెళ్లి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని రాచమల్లు కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, వార్డు మెంబర్ కేశవ, ఎంపిటిసి దస్తగిరి రెడ్డి, సర్పంచ్ మోష, మాజీ సర్పంచ్ దేవిప్రసాద్ రెడ్డి, ఎంపిటిసి ఓబయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మేరీ, ఆదినారాయణ రెడ్డి, మధు, వెంకటరాముడు, ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చాపాడు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసిపి అధికారంలోకి రావాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చండ్లూరు భవాని నగర్‌లో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైసిపికి పట్టం కడితే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మయ్య, మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, జేసీసీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు సురేష్‌కుమార్ రెడ్డి, వినయ్‌కుమార్ రెడ్డి, జయరామిరెడ్డి, జయ సుబ్బారెడ్డి, ప్రసాద్, రమణయ్య, కిషోర్ కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, గంగులయ్య , మహేష్, రామాంజనేయులరెడ్డి, రమేష్‌రెడ్డి, శివ, ఎల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ త్వరగా కోలుకోవాలి : ఎమ్మెల్యే రాచమల్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ముఖ్యమంత్రి జగన్ త్వరగా కోలుకోవాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో నిమగ్నమ వ్వాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి ఆకాంక్షించారు. ఆ మేరకు స్థానిక మల్లేలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దం బస్సు యాత్రకు వచ్చే ప్రజాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు, ఆయన కూటమి అభ్యర్థులు రాళ్లదాడి చేయిం చారన్నారు. ప్రజాశీస్సులతో జగన్ కొద్దిలో తప్పించుకున్నారన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్ట పరంగా శిక్షించాలని రాచమల్లు కోరారు. వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్-ఛైర్మెన్ ఆయిల్‌మిల్ ఖాజా, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి, గోపవరం మాజీ సర్పంచ్ దేవి ప్రసాదరెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అనంత శ్రీరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చాపాడు : ఎంపిడిఒకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వాలంటీర్లు

కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామాలు

ప్రజాశక్తి - చాపాడు

నక్కలదిన్నె సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 16 మంది వాలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను వాలంటర్లు ఎంపిడిఒ మహబూబ్ బీకి అందజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి గెలుపునకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎన్నికల్లో పాల్గొనేందుకు వాలంటరీ వ్యవస్థ అడ్డు వస్తుండడంతో రాజీనామా చేశామని తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేశారని, వాటిని ప్రతి ఇంటికి వెళ్లి గుర్తు చేస్తామని తెలిపారు. **జమ్మలమడుగు రూరల్ :** కడప పార్లమెంట్ ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకునేందుకు కృషి చేస్తామని జమ్మలమడుగు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు సచివాలయ వాలంటీర్లు గాయత్రి, శరణ్య, జయానంద్ తెలిపారు. సోమవారం వారు వాలంటీర్లుగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో భాగస్వామ్యం అవ్వాలని రాజీనామా చేశామన్నారు.

ఖాజీపేట : మండలం పరిధిలోని ఆంజనేయకొట్టాలు, అప్పనపల్లె పంచాయతీ గ్రామ సచివాలయం వాలంటీర్లు 25 మంది తమ విధులకు సోమవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ కార్యాలయం అధికారులకు సమర్పించారు.

మదనపల్లి : మండలంలో 90మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపిడిఒ భాను ప్రసాద్‌కు అందజేశారు. వారి వ్యక్తిగత కారణాల రీత్యా స్వచ్ఛందంగా రాజీనామా సమర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విష్ణు, రవీంద్ర నాయక్, విజయలక్ష్మి, శ్రీహరి, పద్మ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిమ్మనపల్లి : మండలంలోని తవళం గ్రామంలో పనిచేస్తున్న వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు ఎంపీడీవో షాలేట్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తవళం గ్రామంలో పనిచేస్తున్న ఆరుగురు వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి సమక్షంలో అందజేశారు.

కలికిరి : మండల కేంద్రంలోని మర్రికుంటపల్లి గ్రామపంచాయతీ, మొరం కిందపల్లి, కలికిరి-3 గ్రామ పంచాయతీలో వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేసినట్లు ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు. సోమవారం మర్రికుంటపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి మర్రి కుంట పల్లి గ్రామానికి చెందిన 15 మంది వాలంటీర్లు, మొరం కింద పల్లి సంబంధించిన ముగ్గురు, అద్దవారిపల్లి 9 మంది, వాలంటీర్లు కలికిరి-3లో 12 మందితో కలిపి 39 మంది సోమవారం రాజీనామా చేశారు. ఇప్పటివరకు మండలంలో 103 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

బ్రహ్మంగారిమఠం : నందిపల్లె దొడ్ల డైరీ సమీపంలో అతివేగంతో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్ సంఘటనలో కారులో మైదుకూరు నుంచి బద్వేల్‌కు ప్రయాణిస్తున్న బద్వేల్‌కు చెందిన టీవీఎస్ షోరూం జయ సుబ్బారెడ్డి(50) మృతి చెందాడు. ప్రమాదంలో జయసుబ్బారెడ్డి, ఆయన భార్య తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం108లో కడప రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ జయసుబ్బారెడ్డి మృతి చెందాడు.

చక్రాయపేట : కల్లూరు పల్లె పంచాయతీ కాట్లగంట్ల వారి పల్లె గ్రామానికి చెందిన పప్పిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి (15) ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం ఉదయాన్నే తన ట్రాక్టర్‌లో పొలం వద్దకు వరిగడ్డి తీసుకురావడానికి వెళుతుండగా ఇసుకలోలపల్లె గ్రామం మలుపు వద్ద ట్రాక్టర్లో నిలుచుకుని ఉన్న శ్రీకాంత్‌రెడ్డి ట్రాక్టర్ నుండి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షలు రాశాడు. విషయం తెలుసుకున్న మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్‌వి సతీష్ కుమార్‌రెడ్డి, పులివెందుల అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బీటెక్ రవి పరామర్శించారు. మృతుడి తండ్రి ప్రభాకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు దాతలు కృషి

ప్రజాశక్తి - చాపాడు

వేసవిలో తాగునీటి ఎద్దడి ప్రతి గ్రామంలో తీవ్రంగా ఉంది. ముఖ్యంగా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య అధికంగా ఉంది. చాపాడు మండలం చియ్యపాడు గ్రామంలో తాగునీటి సమస్య ప్రజలను వెంటాడుతోంది. మైదుకూరు మున్సిపాలిటీ, చియ్యపాడు గ్రామంలో కొంతమంది స్వచ్ఛందంగా ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా తాగునీటి ఎద్దడి నివారణకు తమ వంతు కృషి చేస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా కాలనీలో నీటి సరఫరా చేయడం, స్వచ్ఛందంగా బోర్లు వేయడం వంటి కార్యక్రమాలు చేపడుతూ తమ సేవా గుణాన్ని చాటుకుంటున్నారు. మైదుకూరు మున్సిపాలిటీ కడప రోడ్డులో మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, నంద్యాల రోడ్డులోని పాతూరులో యాపరాల చిన్న, సీతారామాంజనేయ పురంలో మేకల చిన్న, చియ్యపాడు గ్రామంలో కాత్యాయని కన్స్ట్రక్షన్ ఎండి పెద్దిరెడ్డి రమణారెడ్డి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నారు.

సీతారామాంజనేయ పురంలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న మేకల చిన్న

చియ్యపాడు గ్రామంలో తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని అంకిరెడ్డిపల్లి వెంకటరమణారెడ్డి సొంత నిధులతో నూతన బోరు వేసి మంచినీటి పథకానికి నీటి సరఫరా అందిస్తున్నారు. సేవా గుణం కలిగిన వీరు ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు పాటుపడుతున్నారు. ఈ సందర్భంగా దాతలను ప్రజలు అభినందిస్తున్నారు.

వైసిపి, టిడిపి, జనసేన పిరికిపంద పార్టీలు

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన పిరికిపందలని పిసిసి మీడియా చైర్మన్ ఎన్. తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి నెంబర్ వన్ ద్రోహి బిజెపి అన్నారు. ప్రత్యేకహోదాకు పంగనామాలు పెట్టి రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకి తిలోదకాలు ఇచ్చిందన్నారు. పోలవరాన్ని ప్రశ్నార్థకంగా చేసిందని విమర్శించారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు రాలేదని చెప్పారు. కడప జిల్లాలో స్టీల్ ఫ్యాక్టరీ, దుగ్గరాజపట్నంలో ఓడరేవు నిర్మాణం సాధ్యం కాదని పార్లమెంటులో చెప్పిందని తెలిపారు. 9,10 షెడ్యూల్లోని సంస్థలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు తెప్పించడంలో మోడీ ప్రభుత్వం చేతులు ఎత్తివేసినట్లు చెప్పారు. ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీక విశాఖ ఉక్కు అమ్మకానికి పెట్టిందని మండిపడ్డారు. మణిపూర్‌లో మానవ ఇతిహాసంలోనే కనివినీ ఎరుగని రీతిలో అత్యాచారాలు, మరణాకాండ జరుగుతున్నాయన్నారు. ప్రశ్నించేందుకే జనసేన పార్టీ పుట్టిందన్న పవన్‌కల్యాణ్ మణిపూర్ విషయంలో బిజెపిని ప్రశ్నించకపోవడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

- టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సోమవారం పట్టణంలోని ఏడో వార్డు సంజీవ్ నగర్‌లో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికెళ్లి తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంచారు. అందులోని పథకాలను గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా వరద మాట్లాడుతూ రాష్ట్రంలో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందన్నారు. ప్రజలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని పథకాలను చంద్రబాబు నెరవేరుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, శ్రీరామ ఓబులేసు (ఓనేష్), పరమేష్, చెన్నయ్య పాల్గొన్నారు. **వేంపల్లె :** రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కుప్పాలపల్లెలో ఇంటింటికి తిరిగి టిడిపి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. పులివెందుల ఎమ్మెల్యేగా మారెడ్డి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డికి, కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డికి ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, చాపాటి రామిరెడ్డి, జి.ప్రసాద్ రెడ్డి, రామగంగిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బాబురెడ్డి, శేఖర్ రెడ్డి, చందు రెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, తెలంగాణ వలి, రెడ్డి కిషోర్, డివి సుబ్బారెడ్డి, వేమా కుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, మడక శ్రీనివాసులు, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **లింగాల :** మండలంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది. సోమవారం తెలుగుదేశం పులివెందుల అభ్యర్థి బీటెక్ రవి లింగాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతో అభివద్ధి చెందిందన్నారు. వైసిపి ప్రభుత్వం అభివృద్ధి అంటే ఏమిటో తెలియకుండా పాలన చేస్తోందన్నారు. మళ్లీ మీకు అభివృద్ధి కావాలంటే తెలుగుదేశాన్ని గెలిపించాలని ఆయన కోరారు. బిటెక్ రవి భార్య లతారెడి, భరత్‌కుమార్ రెడ్డి, జోగిరెడ్డి లింగాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సంజీవరెడ్డి, మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో ప్రజలు అందరూ చంద్రబాబు నాయుడుకే పట్టం కట్టాలని మైదుకూరు టీడీపీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. సోమవారం మండల పరిధిలోలోని మిడుతూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వెన్నుపూస ఓబుల్‌రెడ్డితోపాటు ఆయన అనుచర వర్గం టిడిపిలో చేరింది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. అనంతరం పుట్టా మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో తమను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జనసేన నియోజకవర్గం ఇంచార్జి మల్హోత్రా, టిడిపి మండలం అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సందుల నాగశివారెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ ఇట్టేం శ్రీరాములు యాదవ్, అంకాల యాదవ్, పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, హరినాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గోవింద్‌రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, వీరయ్య పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని పులివెందుల నియోజవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని భానుకోట సోమేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇం టింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి కూటమికి 150 సీట్లు వస్తాయన్నారు. పులివెందులలో సైతం టిడిపి జెండా ఎగుర వేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మారెడ్డి జోగిరెడ్డి, మారెడ్డి జయ భరత్ రెడ్డి, అజ్జుగుట్ట రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి సర్పంచ్

కొండాపురం : చామలూరు గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ రాఘవేంద్రరెడ్డి తన అనుచరులతో కలిసి 50 కుటుంబాలు ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వీరికి భూపేష్ సుబ్బరామిరెడ్డి కండవాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం భూపేష్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. టీ.కోడూరు గ్రామంలో భూపేష్ సుబ్బరామిరెడ్డి, చదిపిరాళ్ళ శివ నారాయణ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల మండల అధ్యక్షులు, రామమునిరెడ్డి ఎంపీటీసీ, రాసుబ్బారెడ్డి, గోరిశెట్టి బాబు, రాంప్రసాద్, సత్య నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పోరెడ్డి రామాంజనేయులు రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** పుల్లూరు పంచాయతీ సర్వర్‌ఖాన్ పేటకు చెందిన పలువురు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. సర్వర్‌ఖాన్‌పేటకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు పెండ్లిమర్రి హబీబుల్లా, ఇక్బాల్, మహబూబ్ బాషా, వార్డ్ సభ్యులు రామకృష్ణ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీ కండువా వేసి వారిని ఆహ్వానించారు. మాజీ జడ్పీటీసీ మురళిమోహన్‌రెడ్డి, కమలాపురం గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీనివాసులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జై భారత్ నేషనల్ పార్టీ జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థిగా తనను ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షులు వి.వి లక్ష్మీ నారాయణకు కృతజ్ఞతని డి.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం జమ్మలమడుగులో ఆయన మాట్లాడుతూ తనను నమ్మి పార్టీ ఇన్‌ఛార్జి, అభ్యర్థిగా ప్రకటించారన్నారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనారిటీ, బడుగు బలహీన వర్గాల వారిని కలుపుకొని ముందుకు వెళతానని తెలిపారు. పార్టీ గెలుపు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వివి లక్ష్మీ నారాయణ ఒక విజన్ ఉన్న నాయకుడన్నారు. ఐపిఎస్ పదవికి రాజీ నామా చేసి స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేసేందుకు వచ్చారన్నారు. ఆయనకు అండగా ఉండి ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు జమ్మలమడుగులో కృషి చేస్తానన్నారు. ప్రస్తుత రాజకీయాలు కుల పిచ్చితో, గొడవలతో, తిట్టుకోవడాలతో ఉన్నాయని, వాటి నుంచి స్వచ్ఛమైన రాజకీయాలకు పునాది వేస్తా మ న్నారు. నియోజక వర్గంలోని ప్రజలు తనను, తమ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు.

వాలంటీర్లూ.. మాయమాటలు నమ్మొద్దు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వైసిపి నాయకుల మాయమాటలు నమ్మి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్‌సి రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు వాలంటీర్లకు హితవు పలికారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటీర్లను రాజీనామా చేయాలని వైసిపి నాయకులు, ఎమ్మెల్యేలు తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారన్నారు. వారు మూకుమ్మడిగా రాజీనామాలు చేసి అధికార పార్టీకి అండగా ప్రతి ఒక్కరూ రెడీగా ఉండాలని వాట్సాప్‌ల్లో మెసేజ్‌లు పంపిస్తున్నారన్నారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ.10వేలు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇస్తుండడంతో వాలంటీర్లు రాజీనామాలకు వెనుకంజవేస్తున్నారని తెలిపారు. వాలంటీర్లపై తీవ్ర ఒత్తిడి చేస్తు న్నారని, తక్షణమే అధికార పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కుందవరం పుష్పరాజు, భాస్కర్, కులాయప్ప, బాబు, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తామని జమ్మలమడుగు అర్బన్ సిఐ కరుణాకర్ తెలిపారు. సోమవారం పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కొనసాగిందన్నారు. డిఎస్పీ యస్వంత్ సూచనల మేరకు సబ్ డివిజన్ మొత్తం అన్ని గ్రామాల్లో ప్రజలకు, ఓటర్లకు అండగా ఉన్నామని చెప్పేందుకే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు సుబ్బారావు, కల్పన, సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అగ్ని ప్రమాదాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రజలకు అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. మంటలను ఏ విధంగా ఆర్పాలి తదితర వాటిపై అవగాహన కల్పించారు. అదే విధంగా వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా గ్యాస్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని.. మహిళలు గ్యాస్ వినియోగంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అపార్ట్‌మెంట్లలో జరిగే ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బహుళ అంతస్తుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను సురక్షితంగా ఎలా తీసుకొస్తారనే దానిపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగితే తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ అగ్నిమాపక అధికారి మస్తాన్, ఫైర్ సిబ్బంది బాబయ్య, శ్రీనివాసులు, రాజగోపాల్ నాయక్, కిరణ్‌బాబు, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన హరిమందిరం నిర్మాణం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

సిఎస్ఆర్ రైస్ మిల్ అధినేత, ప్రముఖ వ్యాపార వేత్త చింతల శ్రీధర్‌రెడ్డి పట్టణ నడిబొడ్డున నూతనంగా హరిమందిరంను తన సొంత నిధులు వెచ్చించి నిర్మించారు. మంగళవారం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులమీదుగా నూతన హరిమందిరంను ప్రారంభించారు. 300 ఏళ్ల చరిత్ర కలిగి..శ్రీకృష్ణదేవరాయుల కాలంలో వాల్మీకిపురం నడిబొడ్డున నిర్మించిన హరిమందిరం శిథిలావస్థకు చేరుకొని 2015 లో భారీ వర్షాల కారణంగా హరిమందిరం కూలిపోయింది. అక్కడ తిరిగే వారికి ప్రమాదం జరుగుతుందనే ఉద్దేశంతో అప్పటి జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మదనపల్లె సబ్ కలెక్టర్ హరిమందిరాన్ని జెసిబి సహాయంతో పడగొట్టించారు. హరిమందిరాన్ని పున: నిర్మాణం కోసం టిటిడి అధికారులకు ప్రజలు ఎన్నో మార్లు అర్జీలు పెట్టుకున్నా ఫలితం దక్కలేదు. సర్వే నెంబరు 1303/1లో 748 చదరపు అడుగుల స్థలంలో హరిమందిరం నిర్మాణం ఆగమశాస్త్ర ప్రకారం నిర్మించారని చరిత్ర చెబుతుంది. హరిమందిరంలో సీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయ, వాల్మీకి మహర్షుల విగ్రహాలను అత్యంత రమణీయంగా తీర్చిదిద్దారు. సీతమ్మవారు శ్రీరాముడి భుజంమీద చేయివేసి ఉండడం ఈ విగ్రహాల ప్రత్యేక ఆకర్షణగా కనబడుతోంది. పూర్వం రథోత్సవం సమయంలో చింతల వంశస్థులైన స్వర్గీయ తోటి రామిరెడ్డి పేదలకు అన్నదాన, వస్త్రదాణాలు తన జీవిత కాలం చేశారు. రాములవారి నగరోత్సవానికి వచ్చినప్పుడు వాహనంతో పాటు ఉత్సవ మూర్తులను ఈ మండపం వద్ద నిలిపి అర్చన, తోమాల సేవ నిర్వహించేవారు. చింతల వంశస్థులు హరిమందిరం నందు దానధర్మాలు చేసేవారని ప్రజలు చెబుతున్నారు. హరిమందిరం నిర్మాణం చేపట్టకపోవడంతో చింతల వంశానికి చెందిన చింతల శ్రీధర్ రెడ్డి తన సొంత నిధులు వెచ్చించి పాత హరి మందిరం స్థానంలో నూతనంగా హరిమందిరంను తీర్చిదిద్దడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హరిమందిరం పున: నిర్మాణం చేపట్టి భక్తుల కోరిక తీర్చిన శ్రీధర్ రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ పథకాల రథసారథి జగన్ : ఎమ్మెల్యే

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

సంక్షేమ పథకాల రథసారథి సిఎం జగన్మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని ప్రజలను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కోరారు. సోమవారం టి.సదుం పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే నాయకుడు సిఎం అని తెలిపారు. నవరత్నాలు పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపారని గుర్తుచేశారు. సంక్షేమ పాలనలో జగన్ సరికొత్త ఒరవడిని సృష్టించారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వెనుకడు వేయని ఏకైక నాయకుడు అని కితాబునిచ్చారు. ప్రతిపక్ష పార్టీల బూటకపు హామీల వలలో ప్రజలు పడొద్దని సూచించారు. త్వరలో జరుగబోవు ఎన్నికల్లో రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్, జడ్పిటిసి ఉంగరాల శివన్న, ఎంపిటిసి జయలలిత మంజునాథ్, బి.కొత్తకోట వైసిపి టౌన్ కన్వీనర్ సిఆర్ చిన్నికృష్ణ, బి.కొత్తకోట మండలం జెసిఎస్ మండల కన్వీనర్ నేరెళ్ళ రెడ్డి హరి, ఆర్ సి ఈశ్వర్ రెడ్డి, పిఎ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, బుర్లపల్లి సర్పంచ్ సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మల్లూరు సర్పంచ్

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన అధికార పార్టీ సర్పంచ్ నజీర్‌బాషా సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి నజీర్‌కు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మరో 30 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇసుక దోపిడి దందాలతో దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అక్రమంగా లాక్కున్న భూములను తిరిగి వారికి వచ్చేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీనివాస రిజర్వాయర్, ఝరికోన ప్రాజెక్ట్, వెలిగిల్లు ప్రాజెక్టు కాలవలు మరమ్మతులు చేయించి చిన్న మండెం మండలానికి తాగు, సాగునీరు అందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం పలువురు అభిమానులు, కార్యకర్తలు ఆయనను పూలదండలుతో సత్కరించారు. కార్యక్రమంలో మండిపల్లి రాహుల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు, మల్లూరు గ్రామ ముఖ్య కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ నజీర్

'సీమ' ప్రజల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు : 'వంగవీటి'

సమావేశంలో మాట్లాడుతున్న వంగవీటి రాధా

ప్రజాశక్తి-మదనపల్లి

రాయలసీమ ప్రాంతంలో ప్రజలు వెనుకబాటుతో అల్లాడుతున్నారని, ఇక్కడున్న నాయకులు వేలకోట్లకు ఆధిపతులుగా మారుతున్నారని వంగవీటి రాధా అన్నారు. సోమవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా నిర్వహించిన బలిజల ఆత్మీయ సమావేశం సభలో ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కుతున్నానని చెప్పుతున్న ముఖ్యమంత్రి వెనకనుంచి ఎంత నొక్కుతున్నారు ప్రజలకు తెలపాలని అంతేకాకుండా సంక్షేమ అభివృద్ధి అంటూ నిత్యం ప్రజలకు మబ్బుపడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి నిత్యావసర సరుకులపై ఐదు సంవత్సరాల నుంచి ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకోలేదని ఒక్క సారీ మహిళల ఆలోచించాలన్నారు. పేదలకు ఒక సెంటు స్థలం ఇచ్చామని ప్రగల్భాలు పలుకుతున్న వైసిపి నాయకులు వేలకోట్ల భూములు దోచేసారన్నారు. 2024లో జరిగే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి రాష్ట్రానికి ఎంత అవసరమో అందరు ఆలోచించాలన్నారు. జగన్ పై జరిగిన దాడి 2019లో జరిగిన కోడి కత్తి దాడి రెండు ఒకటేనని పోలీసు యంత్రాంగం మొత్తం సిఎం ఆధీనంలోనే ఉందని దాడి జరిగి రెండు రోజులవుతున్న ఇప్పటివరకు పోలీస్ యంత్రాంగం ప్రజలకు రాష్ట్ర ప్రజలకు దాడిపై ఒక మెసేజ్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉందంటే దాడి యొక్క ఉద్దేశ్యం ఏమిటో అర్థం అవుతుందన్నారు. ఎన్నికల కమిషనర్ తక్షణమే ఈ దాడిపై లోతైన విచారణ జరిపి ప్రజల ముందు దోషులను నిలబెట్టాలని కోరారు. టిడిపి మదనపల్లి అభ్యర్థి షాజహాన్‌బాషాకు ఒక అవకాశం కల్పించి మదనపల్లి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ఎంపీ మిథున్‌రెడ్డి చేసింది శూన్యమన్నారు. మదనపల్లిలో రోడ్లన్నీ గుంతల మయం అయ్యాయని అన్నారు. చదువుకున్న విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు లేక బెంగళూరు చెన్నై వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. 70 శాతం పూర్తి చేసిన పోలవరం వైసిపి ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రానికి రాజధాని ఎక్కడ కూడా జగన్మోహన్ రెడ్డి చెప్పే పరిస్థితి లేదన్నారు. మదనపల్లి బైపాస్‌లో వైసిపి భూకబ్జాలు ఎక్కువయ్యాయని గుర్తు చేశారు. బలిజలకు వైసిపి ప్రభుత్వం విగ్రహాలు తప్ప చేసిందేమీ లేదన్నారు. మన పార్టీ అధికారంలోకి రాగానే బలిజ కాపుల కోసం 1:30 స్థలం ఒకటన్నర కోటి రూపాయలతో కమ్యూనిటీ భవన నిర్మించి ఇస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మదనపల్లి జిల్లాగా ప్రకటించి మదనపల్లె ప్రజల ఆనంద ఉత్సవాలను కోరుకుంటామన్నారు. బలిజ కాపు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ సీమలో బలిజలు పౌరుషాన్ని చూపాల్సిన తరణం ఆసన్నమైందన్నారు. రాయలసీమలో ఒక సీటు కూడా బయలుదేరా కేటాయించకుండా వైసిపి ఏ మొహం పెట్టుకొని బలిజను ఓట్లు అడుగుతుందన్నారు తమ అధినేత పవన్ కళ్యాణ్‌ను పీఠాపురంలో ఓడిస్తానని చెప్పిన పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. బలిజ సంఘం నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ దోపిడీని కొత్త మార్గాలు అన్వేషించడం వైకాపాన్నితులు ఆరితేరిపోయారని అన్నారు వేల కోట్లు కొల్లగొట్టి మిగతా మార్గాల్లో ఇతరులను అంచివేరని చూస్తున్నారని ఆరోపించారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కోట అభ్యర్థులు మదనపల్లి షాజహాన్ బాషా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డినికు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీరామ్ చినబాబు నాదెండ్ల విద్యాసాగర్ నాదేండ్ల శివన్న సంఘం హరి సంఘం శ్రీనివాసులుమాజీ సర్పంచ్ మోహన్ గిరీష్ రాయల్ పూల మురళి మహర్షి పోలీసు వారు సురేంద్ర ఆర్ఆర్ జ్యువెలర్స్ హరిహరన్ శివరాం రాయల్ రత్నమ్మఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కిషోర్ కుమార్‌రెడ్డి

ఫ్యామిలీ ఫిజీషియన్‌పై అవగాహన

ప్రజాశక్తి-కలకడ

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంపై మంగళవారం అవగాహన కల్పించినట్లు ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎఫ్.వి.కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఆరు వరకు ఎండలు తీవ్రతగా ఉన్నాయని ఐదేళ్లలోపు పిల్లలు, 50 ఏళ్లు పైబడిన వృద్ధులు ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని, బయట ప్రాంతాలు పోయేటప్పుడు గొడుగు, మంచినీళ్లు, మజ్జిగ, తలకు పాగా, ప్రతి ఒక్కరూ పల్చటి దుస్తులు ధరించాలని పేర్కొన్నారు. వడదెబ్బ తగల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణులు తగు జాగ్రత్త పాటించా లన్నారు. అసంక్రమమైన వ్యాధులు రక్తపోటు షుగరు వ్యాధు లకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్రమం తప్ప కుండా మందులు వాడాలని ఆదేశించారు. స్కూలు, అంగ న్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ వ్యాధులు గూర్చి తెలుసు కున్నారు. ఆరోగ్య కార్యకర్త ఎఎన్ఎ యాప్స్‌లో ఉన్న పెండింగ్ అంతా కంప్లీట్ చేయమని ఆరోగ్య కార్యకర్తకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ జి.జయ రామయ్య హెల్త్ సూపర్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు ఆర్.శివ ప్రసాద్ బాబు, పి.శ్రీలక్ష్మి ఎంఎల్‌హెచ్‌పి ఎస్.లావణ్య డేటా ఎంట్రీ రోజా పైలట్ రమేష్, ఆశా కార్యకర్త బి.కుమారి పాల్గొన్నారు.

'మండిపల్లి'కి ముస్లిముల సంఘీభావం

ప్రజాశక్తి-కలకడ : రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్ర సాద్‌రెడ్డి గెలుపు కోసం పట్టణంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన ముస్లిం సోదరులు తమ సంఘీభావం తెలిపారు. స్థానిక దేవాలయంపేటలో వెలసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ పూజలు నిర్వహించిన అనంతరం దేవలంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కలకడకు చెందిన టిడిపి ముస్లిం నాయకులు ఆమెను కలిసి తమ సంఘీభావం తెలిపి రాంప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కలకడకు చెందిన ముస్లిం సోదరులు వై.జిలాని బాషా, జిరాక్స్ అల్లి, ఖాజా హుస్సేన్, జాఫర్ హుస్సేన్, ఆబిద్‌ఖాన్, బాలయ్యగారిపల్లి సర్పంచ్ విశ్వనాథ నాయుడు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

ప్రజాశక్తి- పుల్లంపేట : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపిస్తే ప్రతి ఒక్క కుటుంబంలో భవిష్యత్తు గ్యారంటీ అని రైల్వేకోడూరు ఉమ్మడి అభ్యర్థి ఆరవ శ్రీధర్ తెలిపారు. సోమవారం చిన్నఓరంపాడు పంచాయతీలోని కుమ్మరివీధి, గొల్లపల్లి, నడింపల్లి, హరిజనవాడ, అరుంధతివాడ తదితర గ్రామాలలో రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి మూక్కా రూపానందరెడ్డి, సతీమణి వరలక్ష్మి, తనయుడు సాయి వికాస్‌రెడ్డి, సతీమణి శిరీషరెడ్డి, శ్రీధర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, పసుపులేటి వెంకటరమణ, వాసుదేవ రెడ్డి, అనిత దీప్తి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమణ, బిజెపి యూత్ లీడర్ వై.వేణుగోపాల్ రెడ్డి, రవీంద్ర నాయుడు, పి కోటేశ్వర్, ఈశ్వర్ నాయుడు, నరేంద్ర, గజేంద్ర, సుబ్బరాయుడు, అయ్యల రాజు పల్లి యువ నాయకులు చింతు రాజారెడ్డి, వంకన శివారెడ్డి, కె.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ముక్కా వరలక్ష్మీ, శ్రీధర్

పెద్దశేష వాహనంపై విహరిస్తున్న రఘురాముడు

పెద్దశేష వాహనంపై రఘురాముడు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గొవ రోజు సోమవారం రాత్రి 8గంటలకు స్వామివారు పెద్దశేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారికి మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, పంచాంగ శ్రవణం, కొలువు, అర్చన అనంతరం ఉదయం 8 గంటలకు సర్వభూపాల వాహనం తిరుమాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సర్వభూపాల వాహన విశిష్టత గురించి ఆలయ అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ సర్వప్రాణకోటికి పాలకుడిగా, భూమండలంకు చక్రవర్తిగా, భూదేవిని వరించిన భూపతి నారాయణడును నేనని, సకల రాజులకు పాలకుడు తానేనని తెలియజెప్పడం కోసం సర్వభూపాల వాహనంపై శ్రీరామ చంద్రుని ఊరేగించారు. చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం అని శ్రీమద్రామాయణం మనకు స్పష్టం చేస్తుందని, ఆందుచేతనే బ్రహ్మెత్సవాల్లో సర్వభూపాల వాహనంకు విశిష్టత ఏర్పడిందన్నారు. నాలుగు స్తంభాలు నాలుగు దిక్కులు గానూ.. స్తంభంకు పైబాగమండపం ఊర్థలోకాలకు చిహ్నం గానూ.. పంచకలశములు, పంచ భూతాత్మలకు సంకేతంగాను వ్యవహరిస్తున్నారన్నారు. వాహన సేవ అనంతరం స్నపన తిరు మంజనం వేడుకగా నిర్వహించారు. సాయంత్రం ఊంజల మండపంలో శాస్త్రోక్తంగా ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి 8గంటలకు పెద్దశేష వాహనసేవ కోలాహలంగా సాగింది. స్వామివారు పెద్దశేష వాహనాన్ని అధిరోహించి ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. మహిళలు పెద్దశేష వాహనంపై ఊరేగుతున్న స్వామివారికి నేతి దీపాలతో తిరుమాడ వీధుల్లో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ అధికారి కృష్ణ మూర్తి, సిబ్బంది నాగరాజ, అర్చకులు క్రిష్ణప్రసాద్ భట్టర్, కృష్ణరాజు భట్టర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, స్నపన తిరుమంజనం, సాయంత్రం 5గంటలకు ఊంజల్ సేవ, సాయంత్రం 6.30గంటలకు చంద్రప్రభ వాహనసేవ, రాత్రి 8.30గంటలకు పల్లకీలో మోహినీ అవతారోత్సవం.

తాగునీటి సమస్యపై స్పందించాలి

ప్రజాశక్తి తంబళ్లపల్లి

వేసవి కారణంగా గ్రామాలలో తాగునీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శులు వెంటనే స్పందించాలని ఎంపిడిఒ కృష్ణమూర్తి ఆదేశించారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోకి వెళ్లి తాగునీటి పరిస్థితిని పరిశీలించాలన్నారు. ప్రజలను చైతన్యపరిచి తాగునీటిని దుబారా చేయకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి పౌరల నుండి అక్రమ కనెక్షన్లు తీసుకుని వినియోగిస్తుంటే అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులనుండి కొంత విద్యుత్ బిల్లులు చెల్లించాలన్నారు సమావేశంలో ఇఒపిఆర్‌డి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ కృష్ణమూర్తి

షర్మిల బస్సుయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లెలో మంగళవారం నిర్వహించే వై.ఎస్. షర్మిల బస్సు యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ షర్మిల బస్సు యాత్ర పీలేరు నియోజకవర్గం నుండి మదనపల్లి నియోజకవర్గంలో చేరుకుంటారని తెలిపారు. వాల్మీకిపురం, సిటిఎం, ఆరోగ్యవరం మీదుగా ఎస్టేట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ సర్కిల్ వద్దకు మంగళవారం సాయంత్రం మూడు గంటలకు చేరుకుంటారని పేర్కొన్నారు. అక్కడి నుండి సిటిఎం రోడ్, టౌన్ బ్యాంక్ సర్కిల్, నుండి బెంగళూరు బస్టాండ్ మీదుగా బస్సు యాత్ర నిర్వహిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇండియా వేదిక నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వాన్ని, వారికి కొమ్ముకాస్తున్న వైసిపి, టిడిపిలకు ప్రజలు బుద్ధి చెప్పి రానున్న ఎన్నికలలో వేదిక అభ్యర్థులుగా ఉన్న వారిని గెలిపించి రాష్ట్ర, దేశ భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చారు. మదనపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీలో ఉన్న మల్లెల పవన్ కుమార్‌రెడ్డికి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి పవన్‌కుమార్‌రెడ్డి

శివారెడ్డి మాట్లాడుతూ మే నెలలో జరిగే ఎన్నికలలో ఇండియా వేదిక అభ్యర్థులుగా ఉన్న వారిని ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని అప్పుడే సామాన్య ప్రజలకు న్యాయం చేకూరుతుందని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు నారాయణస్వామి, ఆమ్ ఆద్మీ పార్టీ గొంగడి కృష్ణమూర్తి సిపిఐ పట్టణ కార్యదర్శి మురళి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు రాములోరి పెళ్లి.. చూసేద్దాం మళ్లీ

కల్యాణోత్సవానికి సిద్ధం చేసిన వేదిక

ప్రజాశక్తి-వాల్మీకిపురం

జగదానంద కారకుడి కల్యాణానికి ఏర్పాట్లు పూర్త య్యాయి. శ్రీ పట్టాభిరాముడు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 17వ తేదీ బుధవారం రాత్రి జరగనున్న సీతా రాముల కల్యాణో త్సవానికి టిటిడి అధికారులు ముస్తాబు చేస్తు న్నారు. స్థానిక తోటివీధిలో ముమ్మరంగా కల్యాణోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణోత్సవానికి తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి వేలల్లో భక్తులు హాజరవుతుండడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా షెల్టర్, చలవ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు.

కల్యాణోత్సవ విశిష్టత

వాల్మీకిక్షేత్రంలో శ్రీపట్టాభిరాముడు కల్యాణోత్సవానికి సీతమ్మ వారికి ప్రాధానత్య ఇస్తూ సీతమ్మ జన్మన క్షత్రమైన ఆశ్లేష నక్షత్రంలో సీతారాముల వారి కల్యాణోత్సవం నిర్వహిస్తారని అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు తెలిపారు. సీతమ్మ చంద్రవంశపురాజు అయిన జనకమహారాజు కుమార్తె కావడంతో చంద్రదర్శనంలో కల్యాణోత్సవం నిర్వహించడం, చంద్రవంశల ఆనవాయితీగా పాటిస్తున్నారన్నారు.

17న కల్యాణోత్సవం

17వ తేదీ జరగనున్న సీతారాముల కల్యాణోత్సవానికి టికెట్లు అందుబాటులో ఉన్నట్లు ఆలయ అధికారి కృష్ణమూర్తి తెలిపారు. కల్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు రూ.500లు చెల్లించి, టికెట్లను పొందాలని సూచించారు. టికెట్లు కావాల్సిన వారు శ్రీ పట్టాభిరామాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

న్యాయవాదుల సహకారం మరువలేనిది

- బదిలీపై వెళ్తున్న జడ్జీలు జి.గీత, ఎస్.కవిత, ఎం.ప్రదీప్ కుమార్

- ప్రజాశక్తి - కడప

జిల్లా కోర్టులోని కడప బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదుల సహకారం మరువలేనిదని బదిలీపై వెళ్తున్న జడ్జీలు జి. గీత, ఎస్. కవిత, ఎం. ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. కడప మొదటి అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తూ నెల్లూరు కోర్టుకు బదిలీపై వెళుతున్న జి. గీతను, కడప జిల్లా కోర్టులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ విశాఖపట్నం కోర్టుకు బదిలీపై వెళుతున్న జడ్జి ఎస్. కవితను, కడప జిల్లా కోర్టులో అడిషనల్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ విశాఖపట్నం కోర్టుకు బదిలీపై వెళుతున్న జడ్జి ఎం. ప్రదీప్ కుమార్‌ను సోమవారం జిల్లా కోర్టులోని కడప బార్ అసోసియేషన్ సమావేశ హాలులో ఘనంగా సన్మానించారు. వారిని సన్మానించి జ్ఞాపికల్ అందజేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న జడ్జీలు మాట్లాడుతూ మూడేళ్ల పాటు కడప బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళ న్యాయవాదులు కేసుల పరిష్కార విషయంలో తమకు

జడ్జి గీతను సన్మానిస్తున్న గుర్రప్పనాయుడు

జడ్జీలు కవిత దంపతులను సన్మానిస్తున్న న్యాయవాదులు

అందించిన సహాయ సహకారాలు ఎన్నటికీ మరువలేమని అన్నారు. మళ్లీ అవకాశం వస్తే కడప జిల్లా కోర్టుకు జడ్జిలుగా తాము తప్పకుండా వచ్చేందుకు ఇష్టపడుతున్నామని చెప్పారు. కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గుర్రప్ప నాయుడు మాట్లాడుతూ ముగ్గురు జడ్జీలు కేసుల పరిష్కార విషయంలో తమ వంతు సహాయ సహకారాలు అందించారన్నారు. వారు అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. ఏ అధికారికైనా బదిలీలు సర్వసాధారణమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, ఫ్యామిలీ కోర్టు జడ్జి ఇంతియాజ్ అహ్మద్, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఫస్ట్ ఏడిఎం జె. నందిని, సెకండ్ ఏడిఎం భార్గవి, ఎక్సైజ్ కోర్టు జడ్జి హేమ స్రవంతి జానకి రామ్, కడప ఆర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి వై. టి. జె. కెనడీ, కోశాధికారి యం. వి. సుబ్బరామయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఎన్. చిన్నయ్య, లైబ్రరీ సెక్రెటరీ పి. నాగభూషణం, సెక్రటరీ-1 ఏ. రవీంద్రారెడ్డి, సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పైప్‌లైన్‌కు మార్కింగ్ వేస్తున్న అధికారులు

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - వీరబల్లి

స్థానిక పంచాయతీలోని ఈడిగపల్లిలో నీటి సమస్య ఉన్నందున ఎంపిడిఒ రామచంద్రరెడ్డి, తక్షణమే స్పందించి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సోమవారం మండలంలోని ఈడిగపల్లి, సంఘం వాండ్లపల్లి పంచాయతీలో, పిచ్చి కుంట పల్లెలో నీటి సమస్యను తెలుసు కోవడానికి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ప్రసన్న కుమార్, ఎంపిడిఒ రామచంద్ర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కృష్ణయ్య పర్యటించారు. గ్రామాల్లో నీటి సమస్య రాకుండా ఉండేందుకు పక్క పొలవంలో రైతు నీటి బోరును అద్దెకు తీసుకుని అక్కడి నుంచి పైపులైను లాగాలని మెజర్మెంట్స్ తీసుకున్నారు. నీటి ట్యాంకర్లతో నీటిని సఫరా చేయాలని అధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఈడిగపల్లెలో చేతి పంపును రిపేరు చేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్ర రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలకు నిలయంగా మారిన 'అన్నమాచార్య'

- విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఆత్మహత్యలకు నిలయంగా మారిందని ఎస్ఎఫ్ఐ, టిఎన్ఎస్ఎఫ్, పిడిఎస్‌యు నాయకులు ఆరోపించారు. విద్యార్థిని మృతి పట్ల చింతిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రేని విద్యార్థిని ఆత్మహత్య పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, సంవత్సర కాలంలోనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం పట్ల కళాశాల యాజమాన్యంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఫీజుల వేధింపులతోనో, ఇతర సమస్యల కారణంగానో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కళాశాల హాస్టల్లకు ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని ఆరోపించారు. రీను ఆత్మహత్య పట్ల కళాశాల యాజమాన్యం పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థిని కుటుంబానికి రూ 50 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు